చిన్నారుల కుటుంబానికి పరామర్శ

చిన్నారుల కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీమంత్రి లక్ష్మారెడ్డి, ఎర్రశేఖర్

జడ్చర్లటౌన్, మే 29: జడ్చర్లలోని తాలూకా క్లబ్ ప్రాంతంలో నివాసముంటున్న ఇద్దరు చిన్నారులు నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లిలో ప్రమాదవశాత్తు నీటికుంటలో జారిపడి మృతిచెందిన ఘటన తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ బుధవారం జడ్చర్లలో చిన్నారుల కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. ఘటన వివరాల గురించి చిన్నారుల కుటుంబసభ్యులతో అడిగి తెలుసుకున్నారు. తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారితో పాటు గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్యానాయక్, జడ్చర్ల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), మే 29 : చిన్నచింతకుంట బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సమీర్ తండ్రి రెండు రోజుల కిందట మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బుధవారం ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. అనంతరం ఉద్యాలకు చెందిన మన్యంనాయక్ ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతుండగా బాధితుడిని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోట రాము, ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, నాయకులు మోహన్‌గౌడ్ పాల్గొన్నారు.

అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), మే 29 : అడ్డాకులకు చెందిన మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి తండ్రి బషీర్ గోరి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, స్థానిక జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డితో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, దేవెందర్‌రెడ్డి, శ్రీనివాస్, మహేశ్‌యాదవ్, మనోహర్ విష్ణువర్ధన్‌రెడ్డి, ఖలీల్ పాషా, హర్యానాయక్, రవి తదితరులు పాల్గొన్నారు.

విధులు సమర్థవంతంగా నిర్వహించాలి: ఆర్డీవో

మాట్లాడుతున్న ఆర్డీవో మధుమోహన్

నారాయణపేట టౌన్, మే 29 : అధికారులు తమకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్డీవో మధుమోహన్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఆవరణలో పేట నియోజకవర్గంలోని తాసిల్దార్లు, డిప్యూటీ తాసిల్దార్లు, ఆర్ఐలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లకు పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేదీన మహబూబ్‌నగర్‌లోని పీయూలో పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉదయం 8గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. మొత్తం 14 టేబుళ్లకు గానూ ఏడు ఒకవైపు, మరో ఏడు మరోవైపు ఏర్పాటు చేస్తారని చెప్పారు. నియోజకవర్గానికి సంబంధించి పోలింగ్ కేంద్రాలను బట్టి 19 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తయ్యే అవకాశం ఉంటుందన్నారు. టేబుళ్ల వారీగా అధికారులకు విధులు కేటాయించడం జరిగిందని, ఎవరికి కేటాయించిన స్థలంలో వారు ఉండి అప్పగించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.

జూన్ 4వ తేదీ తెల్లవారుజామున 3గంటలకు అధికారులు, ఉద్యోగులు ఆర్డీవో కార్యాలయం వద్దకు చేరుకోవాలని, ఇక్కడి నుంచి బస్సులో పీయూకు బయలు దేరడం జరుగుతుందని వివరించారు.

కౌంటింగ్ పారదర్శకంగా నిర్వహించాలి

- ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రవినాయక్
- ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్లు లెక్కింపుపై అధికారులతో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్అర్బన్, మే 29 : జూన్ 2 శాసన మండలి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రవి నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ సంబంధించిన అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కౌటింగ్ నిష్పక్షపాతంగా సజావుగా నిర్వహించాలని సూచించారు. ఓట్ల లెక్కింపులో సిబ్బంది షెడ్యూల్ సమయానికంటే ముందుగా చేరుకోవాలని, సమయానికి రిపోర్ట్ చేయాలని, సెల్‌ఫోన్స్ తీసుకురావద్దని చెప్పారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాధాన్యతా క్రమం ప్రకారం ఓటర్లు ఓటు వేస్తారని, కాబట్టి కౌంటింగ్‌లో భాగంగా మొదట ప్రారంభ లెక్కింపు చేపడతామన్నారు. కౌంటింగ్ కోసం ఐదు టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రారంభం లెక్కింపులో మొత్తం 10పోలింగ్ కేంద్రాల్లో నమోదైన ఓట్లను లెక్కిస్తారన్నారు. ప్రాథమిక లెక్కింపులో చెల్లిన ఓట్లు చెల్లని ఓట్ల వర్గీకరణలో పరిపూర్ణంగా అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రారంభ లెక్కింపు అనంతరం మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు జరుగుతుందని, మొదటి ప్రాధాన్యత ప్రకారం ప్రతి అభ్యర్థి సాధించిన ఓట్లను లెక్కిస్తామని, అనంతరం చెల్లుబాటు అయిన ఓట్ల సంఖ్య ఆధారంగా గెలుపు కోసం కావాల్సిన కోటాను నిర్ధారిస్తామని వివరించారు. ఎవరైనా అభ్యర్థి కోటాకు సరిపడు ఓట్లను సాధించినట్లయితే అతడిని గెలుపొందించినట్లుగా ప్రకటిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, నారాయణపేట అదనపు కలెక్టర్ మయాంక్‌మిట్టల్, షాద్‌నగర్ ఆర్డీవో వీఎం.రావు, మహబూబ్‌నగర్ ఆర్డీవో ఉన్నారు.

కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తి చేయాలి

నారాయణపేట, మే 29 : మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. బుధవారం మహబూబ్‌నగర్‌లోని పాలమూరు యూనివర్సిటీలో నారాయణపేట, మక్తల్ నియోజకవర్గాలకు సంబంధించిన కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మయాంక్ మిట్టల్, అశోక్‌కుమార్, ఆర్డీవో మధుమోహన్, తాసీల్దార్ సింధూజ తదితరులు ఉన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న పేట కలెక్టర్ శ్రీహర్ష

నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు

- అందుబాటులో పత్తి, జీలుగ, జనుము విత్తనాలు
- మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్

నవాబ్‌పేట ఆగ్రో కేంద్రంలో జీలుగ విత్తనాలను పరిశీలిస్తున్న జిల్లా అధికారి వెంకటేశ్

నవాబ్‌పేట/దేవరకద్ర/మక్తల్ టౌన్/ భూత్పూర్, మే 29: రైతులు నకిలీ పత్తి విత్తనాలు కొని మోసపోవద్దని జిల్లా వ్యవసాయ అధికారి బి.వెంకటేశ్ సూచించారు. మండల కేంద్రంలో ని ఎరువులు, విత్తన దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆగ్రో కేంద్రం ద్వారా జీలుగ, జనుము విత్తనాల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్ మాట్లాడుతూ జిల్లాలో 85వేల ఎకరాల్లో పత్తిపంట సాగు చే సే అవకాశం ఉందన్నారు. ఇందుకుగానూ లక్షా 80 వేల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరం ఉండగా.. ఇప్పటికే 1,54,354 ప్యాకెట్ల విత్తనాలు ఆయా మండల కేంద్రాల్లోని ఫర్టిలైజర్ షాపుల్లో విక్రయించేందుకు ఉంచామని తెలిపారు. అలాగే జిల్లాలో జీలుగ, జనుము విత్తనాలు రైతులకు ఆగ్రో కేంద్రాల ద్వారా అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. 1,820 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అవసరం కాగా ఇప్పటికే 1,100 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 318 క్వింటాళ్ల జనుము విత్తనాల కోసం ప్రతిపాదనలు పంపగా, 280 క్వింటాళ్ల విత్తనాలు మార్కెట్‌లో రైతులు కొనుగోలు చేశారని వివరించా రు. విత్తనాలు కొనేటప్పుడు కచ్చితంగా ప్రిం టెడ్ బిల్లు తీసుకోవాలన్నారు. అలాగే ప్యాకెట్ లేబు ల్, మ్యానిఫ్యాక్చర్ తేదీ, తదితర వివరా లు సక్రమంగా ఉంటేనే తీసుకోవాలన్నారు. గ్రా మాల్లో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లయితే తమకు సమాచారం అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఏవో కృష్ణకిశోర్, వ్యాపారులు ఉన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

దేవరకద్ర నియోజకవర్గంలోని రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయధికారి వెంకటేశ్ హెచ్చరించారు. బుధవా రం దేవరకద్ర డివిజన్‌లోని దేవరకద్ర, భూ త్పూర్, అడ్డాకుల, ముసాపేట, చిన్నచింతకుంట మండలంలోని వ్యవసాయాధికారులు, ఫర్టిలైజర్ దుకాణాదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయధికారి ఆయా మండలాల్లో విత్తనాలు విక్రయించే దుకాణదారులతో మాట్లాడుతూ దుకాణాల్లో రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించరాదన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులను కొనుగోలు చేసిన రైతులకు తప్పకుండా రసీదులు ఇవ్వాలన్నా రు. ప్రతి దుకాణంలో ఈ పాస్ విధానంలోనే విక్రయాలు నిర్వహించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన మం డల వ్యవసాధికారులు రాజేంద్రాగర్వల్, రాఖేశ్‌కన్నా, మురళీధర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు మక్తల్ నియోజకవర్గం,జక్లేర్ అగ్రో కేంద్రంలో ఉంచినట్లు జక్లేర్ వ్యవసాయ విస్తరణాధికారి వైష్ణవి బుధవారం ప్రకటనలో తెలిపారు. జీలుగ విత్తనాలు కావల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు తెచ్చి పొందవచ్చని సూచించారు.

విత్తనాలపై అవగాహన పెంచుకోవాలి

రైతులు విత్తనాలు, ఎరువుల కొనుగోలుపై అవగాహన కలిగి ఉండాలని ఏఈవో హర్షవర్ధన్‌గౌడ్ సూచించారు. బుధవారం శేరిపల్లిలో విత్తనాలపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ ఉన్న దుకాణంలో ప్యాకింగ్ చేసిన విత్తనాలే కొనాలని, దుకాణాయజమాని నుంచి రసీదును తీసుకోవాలన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

భూత్పూర్, మే 29 : నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ రైతులు నకిలీ విత్తనాలను కొని మోసపోవద్దన్నారు. నకిలీ విత్తనాలను అమ్ముతున్నట్లుగా మా దృష్టికి తెస్తే ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రత్యేక బహుమతి ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు లిక్కి నవీన్‌గౌడ్, హర్యానాయక్, విజయ్, లక్ష్మీకాంత్‌రెడ్డి, బోరింగ్ నర్సిములు పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో పత్తి విత్తనాలు

పేట జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్‌సుధాకర్

మాట్లాడుతున్న జాన్‌సుధాకర్

నారాయణపేటటౌన్/ ఊట్కూర్, మే 29: జిల్లాలో రైతులకు అవసరమైన పత్తి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్‌సుధాకర్ అన్నారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,85,000 ఎకరాల్లో పత్తి సాగవుతుందని అంచనా వేశామని, ఇందుకు గానూ 2,70,000 వేల పత్తి విత్తన ప్యాకెట్లు అవసరం అవుతుందని అంచనా వేసినట్లు తెలిపారు. అయితే జిల్లాలోని 245 విత్తన దుకాణాల్లో ఇప్పటికే 3,62,516 పత్తి విత్తన ప్యా కెట్లు అందుబాటులో ఉంచామని, 1,19, 197 పత్తి విత్తన ప్యాకెట్లను రైతులు కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఇంకా 2,43,319 పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అదేవిధంగా జిల్లాకు 1700 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు కేటాయించడం జరిగిందని, ఇప్పటివరకు రైతులకు 999 క్వింటాళ్ల జీలుగ విత్తనాలను 60శాతం సబ్సిడీతో అందజేసినట్లు చెప్పారు. మరో వారంరోజుల్లో మిగిలిన 700 క్వింటాళ్ల విత్తనాలు రైతులకు సరఫరా చేస్తామన్నారు. 35 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాకే జీలుగ విత్తనా లు విత్తుకోవాలని సూచించారు. మొదటిసారిగా రైతుల వారీగా విత్తన విక్రయ రిజిస్టర్‌ను విత్తన దుకాణాల్లో అమలు చేస్తున్నామని, ఇందులో రైతు కొనుగోలు చేసిన విత్తనాల రకం, ఎంత మొత్తంలో కొనుగోలు చేశారు, రైతు ఊరు, ఫోన్ నెంబర్ తదితర అన్ని వివరాలను నమోదు చేస్తారని, దీని ద్వారా రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసే అవకాశం లభిస్తుందన్నారు. సమావేశంలో ఏవో శరత్‌చంద్ర ఉన్నారు.

ఆధీకృత డీలర్ల వద్దే కొనాలి

రైతులు నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి మోస పోరాదని ఏఈవో అరవింద్‌గౌడ్ అన్నారు. బుధవారం ఊట్కూర్ మండలంలోని ఎర్గట్‌పల్లి, పులిమామిడిలో వానకాలం పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయశాఖ ద్వారా గుర్తింపు పొందిన ఆధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. బీజీ-3 పేరుతో చలామణి అవుతున్న హెచ్‌టీ పత్తి విత్తనాలకు జీఈఏసీ అనుమతి లేనందున ఈ రకం విత్తనాలను కొనడం, అమ్మడం నేరమన్నా రు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు దుకాణదారుని అడ్రస్ పేరు, సీడ్, లైసెన్స్ నెంబర్, జీఎస్టీ నెంబరు ఉన్న రసీదు పొందాలని సూచించారు.

చెరువు, కుంట కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కలెక్టర్‌కు ఫిర్యాదుచేస్తున్న ఎర్రకుంట, చింతకుంటతండాల గ్రామస్తులు

బాలానగర్, మే 29: మండలంలోని చింతకుంటతండా గ్రామ పంచాయతీ, ఎర్రకుంటతండా శివారులోని సర్వేనెంబర్ 270/4/2/2/2లో చెరువుకుంట ఎ. 2-03 కుంటల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకున్నారని ఎర్రకుంటతండా, చింతకుంటతండా గ్రామస్థులు బుధవారం కలెక్టర్ రవినాయక్‌కు ఫిర్యాదు చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనుచరుడు జడ్చర్లకు చెందిన తూడి అనిల్‌రెడ్డి సదరు విలువైన ప్రభుత్వ భూమిని అక్రమంగా చదునుచేశారని, ఫ్రీకాస్ట్ ప్రహరిని కూడా నిర్మించి ఆ పొలంలోని మట్టిని ఇతరులకు ఇష్టానుసారంగా విక్రయించారని ఆరోపించారు. ఈ విషయమై మైనింగ్‌శాఖ అధికారులకు ఇదివరకే ఫిర్యాదు చేసినా స్పందించలేదని కలెక్టర్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని అందులోని మట్టిని తరలించుకుపోతున్న అనిల్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాగేందర్, రవి, శ్రీనివాస్, సేవ్యా, రమేశ్ తదితరులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

నేరుగా ఉల్లి విక్రయాలు

దేవరకద్ర, మే 29 : దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు మండలంలోని వివిధ గ్రామంలో సాగు చేసిన ఉల్లి రైతులతోపాటు సమీప గ్రామాలకు చెందిన రైతులు ఉల్లిని విక్రయించేందుకు తీసుకొవచ్చారు. బుధవారం దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌లో అధికారులు టెండర్లు నిర్వహించగా తక్కువ ధర రావడంతో అధికారులు క్వింటాకు రూ.2వేలు అని చెప్పడంతో ఆగ్రహించిన రైతులు నేరుగా కొనుగోలు దారులకు క్వింటాకు రూ.2,400 చొప్పున విక్రయించగా కొద్ది మంది మార్కెట్‌లోనే రూ.2వేలకు ఉల్లిని విక్రయించారు. మార్కెట్ కమిషన్ ఏజెంట్లు కుమ్మక్కు కావంతోనే ఉల్లి టెండర్లు తక్కువగా వేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆదర్శ పాఠశాల పరిశీలన

బాలానగర్, మే 29: మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలను బుధవారం మండల ప్రత్యేకాధికారి బాబూరావు పరిశీలించారు. ఆయా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పరిశీలించడంతో పాటు, విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయనున్న ఏకరూప దుస్తుల కుట్టు పనులను పరిశీలించారు.

డీఈవోకు సైన్స్‌ఫోరం ఉపాధ్యాయుల వినతి

డీఈవోకు వినతిపత్రం అందజేస్తున్న సైన్స్‌ఫోరం ఉపాధ్యాయులు

నారాయణపేటరూరల్, మే 29 : ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు 6వ, 7వ తరగతి గణితం చెప్పాలని ప్రభుత్వం ఇచ్చిన మెమో 11143 అసమతుల్యంగా ఉందని దీని వలన పాఠశాలల్లో అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని దీనిని వెంటనే సవరించాలని కోరుతూ బుధవారం సైన్స్ ఫోరం (భౌతికశాస్త్రం) ఉపాధ్యాయులు పేట డీఈవో అబ్దుల్‌గనికి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం వెంటనే జారీ చేసిన మెమోను ఉపసంహరించి ఉపాధ్యాయులకు పనిభారం, తీవ్ర ఒత్తిడికి గురి కాకుండా చూడాలన్నారు. సైన్స్‌ఫోరం అధ్యక్షుడు బిజి కనకప్ప, మహేశ్, డీఎస్‌వో భానుప్రకాశ్, శ్రీనివాస్, తిప్పన్న, ఎస్‌వో శ్రీనివాస్, ఏసీజీ రమేశ్‌శెట్టి పాల్గొన్నారు.

బాల్యవివాహాలకు సహకరిస్తే చర్యలు

మక్తల్‌టౌన్, మే 29 : సమాజంలో బాల్య వివాహాలకు సహకరించినా, బాల్య వివాహాలు చేసినా కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు చట్టపరంగా శిక్షించడం జరుగుతుందని ఏఎస్సై శ్రీదేవి హెచ్చరించారు. బుధవారం జూనియర్ కళాశాలలో విద్యార్థులకు బాల్యవివాహాలు, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, స్వీట్ డ్రీమ్స్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రిపోర్టర్‌కు ఆర్థిక సాయం

మూసాపేట, మే 29 : మూసాపేటకు చెందిన ఓ రిపోర్టర్ అల్లంపాషా బాబా పక్షవాతంతో బాధపడుతున్నాడు. అతడికి కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో మూసాపేట ఎస్సీ హాస్టల్‌లో ఉంటూ దాతల సహకారంతో వైద్యచికిత్స చేయించుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న ఆర్ఐ ఎండీ హైమద్, రూ.5వేలు ఆర్థికసాయాన్ని మాజీ ఉపసర్పంచ్ టైలర్ కలీం ద్వారా అందజేశారు. కార్యక్రమంలో ఖాజామైనుద్దీన్, ఇమాం ముఖ్తార్‌అహ్మద్, తాజుద్దీన్‌తోపాటు తిరుపయ్యగౌడ్ ఉన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

- నాలుగో రోజు 259 మంది విద్యార్థుల గైర్హాజరు

పాలమూరు, మే 29 : మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నాలుగో రోజు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర సప్లిమెంటరీ పరీక్షలు ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ తెలిపారు. బుధవారం ప్రథమ, ద్వితీయ సంవత్సర గణితం/జువాలజీ/హిస్టరీ సబ్జెక్టులకు 21 కేంద్రాల్లో మొదటి సంవత్సరం పరీక్ష నిర్వహించగా మొత్తం 4,393మందికి 4,213 మంది హాజరుకాగా 178 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. రెండో సంవత్సరానికి సంబంధించి మొత్తం 1409 మంది విద్యార్థులకు గానూ 1328 మంది హాజరుకాగా 81 మంది గైర్హాజరైనట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాలను చీఫ్ సూపరిండెంటెంట్లు, అడిషనల్ డిపార్ట్‌మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ డిపార్ట్‌మెంట్ అధికారులు పర్యవేక్షించినట్లు వెల్లడించారు.

పేట జిల్లాలో..

నారాయణపేటరూరల్, మే 29 : ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా కొనసాగాయి. ప్రథమ సంవత్సరం గణితం, జువాలజీ, హిస్టరీ పరీక్షలకు గానూ సెట్ నెంబర్ సీ ప్రశ్నాపత్రం ఎంపిక చేశారు. జనరల్‌లో 1,550 మందికి గానూ 1,508 మంది పరీక్షలకు హాజరుకాగా 42మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ ప్రథమ సంవత్సరంలో 59మందికి 55మంది విద్యార్థులు హాజరుకాగా, నలుగురు గైర్హాజరయ్యారు. ద్వితీయ సంవత్సరం గణితం, జువాలజీ, హిస్టరీ పరీక్షలకు సెట్ నెంబర్ బీని ఎంపిక చేశారు. జనరల్‌లో 510మందికి గా నూ 482మంది విద్యార్థులు హాజరుకాగా, 28 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్‌లో 34మందికి గానూ 33మంది విద్యార్థులు హాజరుకాగా ఒక విద్యార్థి గైర్హాజరయ్యాడు. డీఈసీ బృందం మరికల్, ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందం మక్తల్, సిట్టింగ్ స్క్వాడ్ బృందం నారాయణపేట, కోస్గి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షలన్నీ ప్రశాంతంగా జరిగినట్లు కన్వీనర్ సుదర్శన్ రావు తెలిపారు.

పరిశుభ్రత పాటించాలి

ఊట్కూర్, మే 29 : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటిస్తేనే అంటు వ్యాధులకు దూరంగా ఉంటారని ప్రత్యేక అధికారి, ఎంపీడీవో ధనుంజయగౌడ్ అన్నారు. బుధవారం ఆయన మండలకేంద్రంలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. వ్యాపారులు ప్లాస్టిక్ నియంత్రణను పాటించాలని, నిషేధిత ప్లాస్టిక్ కవర్లు వాడితే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ఉన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

మహ్మదాబాద్, మే 29 : కరాటే శిక్షణ కేంద్రంలో ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం చలివేంద్రం ఏర్పాటు చేశారు. కరాటే మాస్టర్లు సత్యనారాయణ, సత్యయ్య ఈ ఖర్చును భరించి, స్వయంగా ప్రయాణికులకు తాగునీరు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతిరంగ్యా, సాక్షికార్తీక్, సాయి ఉన్నారు.

అమ్మ ఆదర్శ పనులను త్వరగా పూర్తి చేయాలి

- జెడ్పీ సీఈవో రాఘవేందర్‌రావు

అమ్మాపూర్ పాఠశాలలో పనులను పరిశీలిస్తున్న జెడ్పీ సీఈవో రాఘవేందర్‌రావు

నవాబ్‌పేట, మే29: గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న అమ్మ ఆదర్శ పనులు వెంటనే పూర్తయ్యేలా అధికారులు, ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో రాఘవేందర్‌రావు కోరారు. మండలంలోని గురుకుంట, అమ్మాపూర్, జంగమయ్యపల్లి, కొల్లూరు, నవాబ్‌పేట పాఠశాలలను ఆయన బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగానే పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక వసతులను నిశితంగా పరిశీలించారు. పనుల్లో జాప్యం జరగకుండా చూడాలన్నారు. విద్యార్థుల ఏకరూప దుస్తుల స్టిచ్చింగ్‌లో మండలంలోని టైలర్ల సేవలు వినియోగించుకోవాలని, గ్రామ సంఘాలకు ఇచ్చిన లక్ష్యాన్ని గడువులోగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, నోడల్ అధికారి నాగ్యానాయక్, ఏఈజేకే నాయక్ పాల్గొన్నారు.

ఉప్పర్‌పల్లిలో తాగునీటి ఎద్దడి

ఉప్పరపల్లిలో తాగునీటి కోసం క్యూలో వేచి ఉన్న మహిళలు

- గంటసేపైనే బిందెనిండని వైనం
- ఇబ్బందులు పడుతున్న మహిళలు

మక్తల్ టౌన్, మే 29 : గుక్కెడు నీటి కోసం గంటల తరబడి వేచి చూసి బిందెనిండని పరిస్థితి మక్తల్ మండలం ఉప్పర్‌పల్లిలో దాపురించింది. దీంతో గ్రామస్తులు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మక్తల్‌కు కూతవేటు దూరంలో ఉన్న ఉప్పర్‌పల్లిలో కొన్ని రోజులుగా ప్రజలు తీవ్ర తాగునీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో తాగునీటిని వదులుతున్నా చిన్న దారాలా కుళాయిల నుంచి వస్తుండడంతో మహిళలు బిందె నీటి కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. తాగునీటి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో ఇంటింటికీ మిషన్ భ